# హిందు

# ధర్మం

# గొప్పది

రచయిత :- సంత్ రామ్‌పాల్ దాస్
సంచాలకులు:- సత్యలోక ఆశ్రమము, బర్వాలా జిల్లా హిసార్ (హరియాణా)

జీవమే మన జాతి, మనది మానవ ధర్మం.
హిందు, ముస్లీం, సిక్కు, ఇసాయి లేదు మరొక ధర్మం.

సంపూర్ణ ఆధ్యాత్మిక జ్ఞానమును ప్రాప్తించుకొనుటకు సంత్ రామ్‌పాల్ జీ మహారాజ్ అప్ ప్లే స్టార్ నుండి డౌన్‌లోడ్ చేయండి

పుస్తకము గీతా నీ జ్ఞాన అమృతం మరియు జీవించు మార్గము ఉచితంగా తెప్పించుకోవడానికి మిస్ కాల్ ఇవ్వండి

# 81 93 81 93 81

(తేది : 25 మే 2013 నాటికి రచన కార్యక్రమము పూర్తి అయినది)
ప్రథమ సంస్కరణ జూన్ 2013 = 10,000
ద్వితీయ సంస్కరణ ఎప్రిల్ 2014 = 20, 000

లేఖకులు :- సంత్ రామ్‌పాల్ దాస్
సంచాలకులు:- సత్యలోక ఆశ్రమము, బర్వాలా, జిల్లా హిస్సార్, (హరియాణ)

ముద్రకులు:- కబీర్ ప్రింటర్
సీ-117, సెక్టర్-3, బవానా ఇండస్ట్రిమల్ ఎరియా, న్యూ డిల్లి.

ప్రకాశకులు :- ప్రచార ప్రసార సమితి మరియు భక్తులందరు
సత్యలోక ఆశ్రమము, హిసార్-టోహానా రోడ్ బర్వాలా
జిల్లా-హిసార్ (హరియాణ-ప్రాంతము) భారతదేశం.

**సంప్రదించండి :- 8222880451, 8222880452, 8222880453, 8222880454, 8222880455**

e-mail id :- jagatgururampalji@yahoo.com
visit us at - www.jagatgururampalji.org

# హిందు ధర్మం గొప్పది

## ప్రథమంగా దీన్ని చదువుదాం :-

ఈ విశ్వంలో ఎన్నెన్ని ధర్మాలు (పంథ్‌లు) అనువర్తనంలో ఉన్నాయో వాటిలో సనాతన ధర్మం ( ఏ సనాతన పంథ్ ఆది శంకరాచార్యులవారి తదనతంరం వారి ద్వారా తెలియజేయబడిందో ఆ సాధనలు ఆచరించే జన సముహాన్ని హిందువులు  అనటం మొదలుపెట్టారు. అంతేకాకుండా సనాతన పంథ్‌ను హిందూధర్మం అనే పేరుతో తెలుసుకుంటూపోవటం ఇదే హిందూ ధర్మం) ఇది అన్నిటికన్నా ప్రాచీనమైనది.

ఈ ధర్మానికి నాలుగు వేదాలు (ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదం) మరియు పవిత్రమైన శ్రీమద్భగవద్గీత వెన్నెముకవంటివి. ప్రారంభ దశలో కేవలం నాలుగువేదాలను ఆధారంగా చేసుకుని మానవులు ధర్మ కర్మలని ఆచరించేవారు. ఈ నాలుగు వేదాలూ దైవదత్తమైనవి. చతుర్వేదసారమే శ్రీమద్భగవద్గీత ఈ కారణంగానే శాస్త్రాలు సైతం దైవదత్తమయ్యాయి. (God given)

ఆలోచించవల్సింది ఏమిటంటే ఏ జ్ఞానాన్నయితే పరమాత్ముడు స్వయంగా తెలియపరిచారో ఆ జ్ఞానం సంపూర్ణంగా యదార్ధమైనది. ఈ కారణంగా యీ రెండు శాస్త్రాలూ నిస్సందేహంగా విశ్వసనీయమైనవి. ప్రతిమనిషీ ఇందులో తెలియజేసిన సాధనలను ఆచరించవలసి వుంటుంది. ఈ సాధనలు శాస్త్ర విధిని అనుసరించి చెప్పబడతాయి. ఈ శాస్త్రాల్లో ఏ సాధనలు ఆచరించరాదని చెప్పారో అటువంటివాటిని ఎవరైతే శాస్త్ర విధిని వదిలిపెట్టి తమ ఇష్టానుసారం ఆచరిస్తున్నారో అటువంటి వారి విషయంలో భగవద్గీత **16**వ అధ్యాయం **23-24** శ్లోకాలలో యీ ప్రకారంగా చెప్పబడింది.

* శ్లోకం సంఖ్య **23** :- ఏ మనిషి అంటే ఏ సాధకుడు శాస్త్ర విధిని కాదని తన ఇష్టానుసారం తనకు తోచినట్లుగా ఆచరిస్తాడో అతడు సిద్ధి పొందలేడు, పరమ గతిని అంటే సంపూర్ణ మోక్షాన్ని గానీ సుఖాన్ని గానీ పొందలేడు. (భగవద్గీత **16**వ అధ్యాయం **23**వ శ్లోకం)

* శ్లోకం సంఖ్య **24**:- దీని ద్వారా నీ కర్తవ్యం అంటే ఏవైతే భక్తి కర్మ యోగ్యమైనవో/ అకర్తవ్యం అంటే ఏవైతే భక్తి కర్మలను ఆచరించుటకు అయోగ్యమైనవో అనే విషయంలో శాస్త్రాలే పరమ ప్రామాణికం. ఆవిధంగా మాత్రమే ఆచరించయోగ్యమైనవి(భగవద్గీత **16**వ. అధ్యాయం **24**వ. శ్లోకం)

హిందూసోదరులారా! శ్రీమద్భగవద్గీత **16**వ అధ్యాయం **23-24** శ్లోకాల ప్రామాణత కోసం పదచ్ఛేద, అన్వయ సహిత (ఛాయాప్రతి)ఫోటో కాపీని చదవండి. దీని ప్రకాశకులైన గీతాప్రెస్ గోరఖ్ పూర్ వారు ముద్రించారు. శ్రీ జయదయాల్ గోయందకా గారు దీన్ని అనువదించారు.

**యః శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః ।**
**న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాం గతిమ్ ॥ 23 ॥**

| | | | | | |
|---|---|---|---|---|---|
| యః | = | ఏ మనుష్యుడు | సః | = | ఆతడు |
| శాస్త్రవిధిమ్ | = | శాస్త్రోక్తవిధులను | సిద్ధిమ్ | = | సిద్ధిని |
| ఉత్సృజ్య | = | త్యజించి | న, అవాప్నోతి | = | పొందజాలడు |
| కామకారతః | = | తనయిష్టము వచ్చినట్లు (విశృంఖలముగా) | పరామ్, గతిమ్ | = | పరమగతిని |
| | | | న | = | పొందజాలడు |
| | | | సుఖమ్ | = | సుఖమును సైతము |
| వర్తతే | = | ప్రవర్తించునో | న | = | పొందజాలడు |

**తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ ।**
**జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తుమిహార్హసి ॥ 24 ॥**

| | | | | | |
|---|---|---|---|---|---|
| తస్మాత్ | = | అందువలన | కార్యాకార్య వ్యవస్థితౌ | = | కార్యాకార్య వ్యవస్థితి యందు |
| తే | = | నీకు | | | |
| ఇహ | = | ఈ | | | |
| శాస్త్రమ్, ప్రమాణమ్ | = | శాస్త్రమే ప్రమాణము | కర్మ | = | కర్మలనే |
| | | | కర్తుమ్ | = | చేయుటకు |
| ఏవమ్, జ్ఞాత్వా | = | ఈ విషయమును ఎఱింగి | | | |
| శాస్త్ర విధానోక్తమ్ | = | శాస్త్ర మర్యాదను అనుసరించి చెప్పబడిన | అర్హసి | = | తగియున్నావు (ఆచరింపుము) |

**హిందూ సోదరులారా! ఇప్పుడు మనం పవిత్ర భగవద్గీత 17వ అధ్యాయం 1-6 శ్లోకాలు చదువుదాం:-*శ్లోకం 1 :- ఈ శ్లోకంలో అర్జునుడు జ్ఞాన ప్రదాతను ఏమని ప్రశ్నించాడంటే:- ఓ కృష్ణా! ఏ మనిషి శాస్త్ర విధిని విడిచిపెట్టి శ్రద్ధాయుక్తంగా దేవుళ్ళను పూజిస్తాడో అతని స్థితి మళ్ళీ ఏవిధంగా వుంటుంది? సాత్వికంగానా రాజసంగానా లేక తామసికంగానా? (గీతా అ. 17వ శ్లో. 1)**

**దీనికి సమాధానం 2-6 శ్లోకాలలో ఇచ్చారు. గీతాజ్ఞాన ప్రభువు ఇచ్చిన సమాధానము:-**

**సంక్షిప్తంగా ఇలా ఉంది :- మనుషుల శ్రద్ధ పూర్వజన్మ సంస్కారాన్ని అనుసరించి సాత్వికం, రాజసం,మరియు తామసంగా వుంటుంది. (భగవద్గీత 17వ అధ్యాయం 2వ శ్లోకం)**

ఓ భారతా ! అందరి మనుష్యుల శ్రద్ధ వాళ్ల అంతరంగాన్ని ప్రతిబింబిస్తుంది. ఎవరిది ఎటువంటి శ్రద్ధ వుంటుందో స్వయంగా వారు అదే అంటే అటువంటి స్వభావానికే చెందినవారు. (గీతా అ. 17 శ్లో. 3)

సాత్వికులు దేవుళ్ళను పూజిస్తారు. రాజసపురుషులు యక్షులను, రాక్షసులను మిగిలిన తామస మనుష్యులు ఎవరైతే వుంటారో వారు ప్రేత, భూత గణాలను పూజిస్తారు. (భగవద్గీత 17వ అధ్యాయం 4వ శ్లోకం)

ఓ అర్జునా ! ఏ మానవులు శాస్త్ర విధిరహితంగా (కేవలం ఇష్టానుసారం! మనోకల్పితమైన ) ఘోర తపస్సు చేస్తారో మరియు గర్వము అహంకారంతో కూడిన కోరికలు, ఆసక్తి ఇంకా కండకావరంతో కూడా తగివుంటారు. (భగవద్గీత 17వ అధ్యాయం 5వ శ్లోకం)

మరియు ఎవరైతే శరీర రూపంలో వున్న భూత సముదాయాన్నీ ఇంకా వారి అంతరంగంలో వున్న నన్ను కూడా (అంటే గీతాజ్ఞానదాత ప్రభువును కూడా)కళశింపచేసే వారు అంటే కష్టాన్ని కలిగించే వారున్నారో అటువంటి అజ్ఞానులను నీవు అసుర స్వభావులని తెలుసుకో. (భగవద్గీత 17వ. అధ్యాయం 6వ. శ్లోకం)

ఈ ప్రమాణాలు భగవద్గీత 16 వ అధ్యాయం 17-20 శ్లోకాలలో కూడా వున్నాయి. ఏమని చెప్పబడిందంటే :-

* శ్లోకం 17:- వారు తమను తాము శ్రేష్టులుగా భావించే గర్విష్టి మనుష్యులు ధనమదాంధులై కేవలం నామ మాత్రపు యజ్ఞాల ద్వారా ఆడంబరంగా శాస్త్ర విధిరహితంగా పూజ చేస్తారు. (భగవద్గీత 16వ అధ్యాయం 17వ శ్లోకం)

* శ్లోకం 18:- అహంకారము, బలము, గర్వము, క్రోధము మొదలైన వాటికి పరాయణులు ఇంకా ఇతరులను నిందించే మనుషులు తమను, ఇతరులను తమ శరీరంలో వున్న నన్ను (గీతాజ్ఞాన దాతను) ద్వేషించేవారిగా వుంటారు. (భగవద్గీత 16వ. అధ్యాయం 18వ. శ్లోకం)

* శ్లోకం 19:- అలా ద్వేషించే పాపాత్ములు, క్రూరకర్మలు చేసేవారు నరాధములను (నీచమైన మనుషులను) నేను సంసారంలో మాటిమాటికీ అసురయోనులందే పడేస్తుంటాను. (భగవద్గీత 16వ. అధ్యాయం 19వ శ్లోకం)

* శ్లోకం 20 :- ఓ అర్జునా !ఆ మూఢులు(మూర్ఖులు) నన్ను పొందకుండా జన్మ జన్మలకూ అసురయోనిని ప్రాప్తించుకుంటారు. ఇంకా దీని కంటే అతి నీచమైన గతులు పొందుతారు అంటే ఘోరనరకంలో పడిపోతారు.

## పైన చెప్పిన భగవద్గీత శ్లోకాల తాత్పర్యం

గీతా అ. 17వ. శ్లో 1 లో అర్జునుడు అడిగారు. ఓ కృష్ణా! ఏ మనిషి శాస్త్ర విధిని విడిచిపెట్టి శ్రద్ధతో దేవుళ్ళను పూజిస్తాడో అతడు స్వభావపరంగా ఎలావుంటాడు? అర్జునుడు భగవద్గీత 7వ అధ్యాయంలోని 12-15 శ్లోకాలలో ఇంతకుముందే విన్నది:- ఏంటంటే మూడు గుణాలూ అంటే త్రిగుణమయమైన మాయ అనగా రజోగుణ బ్రహ్మ, సత్వగుణ విష్ణువు మరియు తమోగుణ శివుడు మొదలైన దేవతలను పూజించేవారు వారి వరకే పరిమితులవుతారు. వారి బుద్ధి దానికి మించి యీ గీతా జ్ఞాన దాతపై  భక్తి వరకు వెళ్ళదు. ఎవరి జ్ఞానము పరాజితమయిందో, నీచ స్వభావాన్ని ధరించిన మనుషులలో నీచమైన దూషింపబడు కర్మలను ఆచరించే మూర్ఖులు నా పూజలు ఆచరించరు.

గీతా అధ్యయం 7 శ్లోకం 20-23లో ఈ విధంగా అన్నారు :-

వీటిలో 12-15 శ్లోకాలు మళ్ళీ వల్లె వేసారు. ఏమంటారంటే ఏయే భోగాల కోరికల ద్వారా ఎవరి జ్ఞానం పరాజితమయిందో వారు తమ స్వభావంచేత ప్రేరితులై ఆయా నియమాలను స్వీకరించి అంటే కల్పిత కథల ఆధారంగా ఇతర దేవతలను భజిస్తారు లేదా పూజిస్తారు. భగవద్గీతలో ఏవైతే నిషేధింపబడతాయో  అనగా రజోగుణ బ్రహ్మ, సత్వ గుణ విష్ణువు మరియు తమో గుణ శివుడు ఇంకా ఇతర దేవీ దేవతల పూజలు చేయరాదు. వారు లోకవేదం ఆధారంగా ఎవరి ద్వారానో విని దేవతలను పూజిస్తారు. ఈ దేవతా పూజలను శాస్త్ర విధిరహితంగా అంటే ఇష్టానుసారంగా  ఆచరిస్తారు. వేటినైతే భగవద్గీత 16వ. అధ్యాయం 23-24 శ్లోకాలలో వ్యర్థసాధనలు అని చెప్పబడినాయో వాటి విషయంలోనే భగవద్గీత 17వ. అధ్యాయం 1వ శ్లోకంలో అర్జునుడు ఇలా ప్రశ్నించాడు. ఓ కఅష్ణా !ఏ వ్యక్తి శాస్త్ర విధివిడిచిపెట్టి తన ఇష్టానుసారం ఇతర దేవతల పూజలను ఆచరిస్తాడో అటువంటి వ్యక్తి నిష్ట ఎటువంటిది ? అంట అతని స్థితి  రాజసమా? సాత్వికమా?  లేక తామసమా? ఈ భావానికి అర్ధమేమిటంటే ఎవరైతే బ్రహ్మామ్ రజోగుణం, విష్ణుని సత్వగుణం, మరియు శివుని తమో గుణం ఇంకా ఇతర దేవతల్ని పూజిస్తారో ఆ పూజలైతే శాస్త్ర విధిరహితం, కానీ ఏ ఇతర దేవతలకు ఎటువంటి అయోగ్యమైన (అకర్తవ్య)పూజలు చేసేవారి స్వభావం ఎలా వుంటుంది?

భావర్థం ఏమిటంటే శ్రీ బ్రహ్మ గారు రజోగుణం, శ్రీ విష్ణువు గారు సత్వగుణం మరియు శ్రీశివుడు గారు తమోగుణం మరియు ఇతర దేవతల పూజ చేస్తారో అదైతే శాస్త్ర విధి రహితమైనది, కాని ఎవరైతే ఇతర దేవతల (అకర్తవ్యం) పూజ చేయదానికి యోగ్యం కాని దానిని చేస్తారో వారు స్వభావికంగా ఎలా ఉంటారు?

గీతాజ్ఞాన దాత భగవద్గీత 17వ అధ్యాయం 2-6 శ్లోకాలలో పైన స్పష్టం చేసినది ఏమనగా ఎవరైతే సాత్విక శ్రద్ధాసక్తులు అంటే మంచి మానవులో వారైతే కేవలం ఇతర దేవతలు పూజలు చేస్తారు.ఇతర రాజస స్వభావులెవరైతే వున్నారో వారు రాక్షసులకు, యక్షులకు పూజలు చేస్తారు. తామస శ్రద్ధాసక్తులు అంటే స్వభావకులు ప్రేతాలకు, భూతాలకు పూజలు చేస్తారు. (జాగ్రత్త సుమా! శ్రాద్ధాలు చేయటం,

పిండప్రదానాలు చేయటం, అస్థికలను పండితుల ద్వారా గంగా ప్రవాహంలో కలపటం, పదమూడో దినం, సంవత్సరీకం యీ కర్మకాండలన్నీ నిషేధం అని గీతలో చెప్పబడింది. వేదాలలో ఇవి మూర్ఖ సాధనలు అని చెప్పబడ్డాయి. ప్రమాణము :- మార్కండేయ పురాణంలో "రౌచ్య ఋషి జననం" అనే అధ్యాయంలో రుచి ఋషి బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ ఏకాంతంగా వుంటూ వేదానుసారం భక్తి ఆచరించాడు. నలభై సంవత్సరాల వయసు వచ్చినప్పుడు వారి పూర్వీకులు (రుచిఋషి పూర్వీకులు)ఆకాశంలో కనిపించారు. వారు రుచిఋషితో ఏమన్నారంటే (తండ్రిగారు, తాతగారు, ముత్తాతగారు) ఎవరైతే బ్రాహ్మణులు అంటే ఋషులున్నారో వారు కర్మకాండలు చేస్తూ వుండేవారు ఆ కారణంగా వారికి మోక్షం ప్రాప్తించలేదు. వారు ప్రేత - పితరుల యోనిలో కష్టాలు ఎదుర్కొంటున్నారు. వారు శాస్త్ర విధిని విడిచిపెట్టి ఇష్టానుసారులై ఆచరణలు చేసి జీవితాన్ని నష్టపరుచుకున్నారు. మిక్కిలి దుఃఖితులు వారు రుచిఋషితో అన్నారు) కుమారా !నీవు వివాహం ఎందుకు చేసుకోలేదు. మా శ్రాద్ధాదిక్రియలు అంటే కర్మ కాండలు ఎందుకు చేయలేదు ?రుచిఋషి వారికి సమాధానం చెబుతూ పితామహులారా!ఈ కర్మకాండలను వేదాలలో అవిద్య (మూర్ఖసాధనలు)అన్నారు. మరి మీరెందుకు నన్ను అలా చేయమంటున్నారు? పితరులన్నారు కుమారా రుచీ!వేదాలలో కర్మకాండలను అవిద్య అన్నది నిజము. నీవు చేస్తున్న సాధన మోక్షమార్గము. మేము మహాకష్టంలో వున్నాము. మాకు గతిని కలిగించు అంటే వివాహం చేసుకో. మాకు పిండదానాలు మొదలైన కర్మలు చేసి భూతగర్భవిముక్తులను చేయుము. వారు శాస్త్ర విధిని విడిచిపెట్టి ఇష్టానుసారంగా ఆచరణ చేసి కర్మకాండలుచేసి ప్రేతాలు అయ్యారు. తమ పుత్రుడైన రుచిచేత ( శాస్త్రోక్తంగా భక్తినాచరించేవాడు)సత్యసాధనను మానిపించి లేదా విడిపించి నరకానికి భాగస్వామిని చేసారు. రుచిఋషి వివాహం చేసుకున్నాడు. తరువాత కర్మకాండలన్ని చేసాడు. తరువాత అతడు భూతమయ్యాడు. పిండదానం చేయటం ద్వారా భూతగర్భ విముక్తుడవుతాడు. దాని తర్వాత జీవి పశు వులు పక్షులు మొదలైన వాటి యోనులను పొందుతాడు. ఎటువంటి దుర్గతిని పట్టించారు? సూక్ష్మవేదంలో చెప్పినది ఏమనగా:-

*గరీబ్, భూత్‌యోని ఛూటత్ హై, పిండ్ ప్రదాన్ కరంత్।*

*గరీబ్ దాస్ జిందా కహ నహీ మిలే భగవంత్ ॥*

భగవద్గీత **9**వ. అధ్యాయం **25**వ శ్లోకంలో కూడా స్పష్టమయింది. భగవద్గీత **9**వ అధ్యాయం **25**వ శ్లోకం:-దేవతలను పూజించేవారు దేవతను పొందుతారు. పితరులను పూజించేవారు పితరులను పొందుతారు. భూతాలను పూజించేవారు భూతాలను పొందుతారు. అంటే భూతాలవుతారు. నన్ను పూజించేవారు (గీతా జ్ఞానదాతను పూజించేవారు) నన్ను పొందుతారు. ఇందుకోసమే శాస్త్రవిధిని అనుసరించి భక్తిని ఆచరించడం లాభదాయకం. (ఇలా చేయండి)

* భగవద్గీత **17**వ అధ్యాయంలోని **5-6** శ్లోకాల్లో స్పష్టం చేసిందేమంటే ఎవరైతే శాస్త్ర విధి రహితంగా ఇష్టం వచ్చినట్లుగా ఆచరణలు చేస్తూ ఘోర తపస్సు చేస్తారో వీరు పైన చెప్పిన అన్యదేవతలను అంటే

రజో గుణుడైన బ్రహ్మను, సత్వగుణుడైన విష్ణువును, తమో గుణుడైన శివుని మరియు ఇతర దేవీ దేవతలను పూజించేవారు భూత లేదా ప్రేత పూజలు (శ్రాద్ధము మొదలైన కర్మకాండలు చేయటం భూత లేదా ప్రేత పూజలు) చేస్తారు. ఇంకా ఎవరైతే యక్ష లేదా రాక్షసుల పూజలు చేస్తారో వారు శరీరంలోవున్న భూతగణాలను (కమలంలోని విరాజమానమైన శక్తులు వాటికి పూజలు) ఇంకా అంతర్గతంగావున్న నన్ను అంటే గీతా జ్ఞాన దాతను కలశింపచేసే వారు. అటువంటి అజ్ఞానులు అసుర స్వభావులని తెలుసుకో భగవద్గీత **16**వ అధ్యాయం **17-20** శ్లోకాలలో మీరు యీ విషయాన్నిచదివారు. చెప్పినది ఏవిటంటే ఎవరు శాస్త్ర విధి రహితంగా పూజలు చేస్తారో వారు తమ శరీరంలోను ఇంకా ఇతరుల శరీరంలో వున్న నన్ను (గీతాజ్ఞానదాత) ద్వేషించేవారవుతారు. ఎందుకంటే వారు అన్యదేవతల పూజలు చేస్తారు. గీతా జ్ఞాన దాత అంటే కాలుని పూజ చేయరు. ఈ కారణంగానే ద్వేషించేవారు అని అన్నారు. ఆ ద్వేషించేవారు అంటే శ్రీ బ్రహ్మదేవుని రజోగుణము, శ్రీ విష్ణు దేవుని సత్వగుణము శ్రీ శివుని తమోగుణము యీ మూడూ కాలుని ప్రధామమైన శక్తులు. ఇతర దేవీదేవతలను పూజించే పాపచారులు, క్రూరకర్ములు, నరాధములను నేను మాటిమాటికీ అసురయోనులందు పడేస్తూవుంటాను. (భగవద్గీత **16**వ. అధ్యాయం **17 -19**వ శ్లోకాలు)

* భగవద్గీత **16**వ అధ్యాయం **20** వ శ్లోకంలో చెప్పాను ఓ అర్జునా!ఆమూఢులు(మూర్ఖులు)నన్ను పొందకుండా జన్మ జన్మలలో అసురయోనులను పొందుతారు. మళ్ళీ దానికంటే అతినీచమైన గతిని పొందుతారు అంటే ఘోరనరకంలో పడతారు.

ఒకవేళ ఏవరైనా బ్రహ్మ, విష్ణు మరియు శివుని పూజలు పైన చెప్పిన అధ్యాయాలలో నిషేధం కాదు అని అంటే ఇతర దేవతల పూజల విషయంలో నేను చెప్పియున్నాను.

సమాధానం:- దీనికి సమాధానం ఇక్కడేమని వుందంటే భగవద్గీత మొత్తంలో ఎక్కడా కూడా బ్రహ్మవిష్ణుమహేశ్వరుల పూజలు చేయాలని చెప్పలేదు. ఇందుకోసమే వీరి పూజలు చేయడం గీతా శాస్త్రంలో లేని కారణంగా శాస్త్ర విధిరహితంగా జరిగినవి ఏమైతే వున్నాయో అవి భగవద్గీత **16**వ అధ్యాయం **23-24** శ్లోకాలను అనుసరించి వ్యర్థం అని తేలిపోతుంది. మళ్లీ హిందూ సోదరులు ఎవ్వరూ కూడా దేవీ దేవతలును విడిచిపెట్టలేదు. ఎవరి పూజలైతే చేయరో ఇదినిరూపితం(ఇతిసిద్ధం) .హిందూ సోదరులు భగవద్గీత జ్ఞాన విజ్ఞానాన్ని అర్థం చేసుకోలేదు.

పైన చెప్పిన భగవద్గీత ప్రకరణాన్ని అర్థం చేసుకునేందుకు అంటే ప్రామాణిత కోసం దయచేసి చదవండి మరియు ప్రత్యక్షంగా చూసిన పైన చెప్పిన శ్లోకాల ఫోటో కాపీలు ఏవైతే శ్రీమద్భగవద్గీత పదచ్ఛేదము, అన్వయముతో వున్నాయి. భారతదేశంలో ప్రసిద్ధమైన, విశ్వసనీయమైన గీతా ప్రెస్ గోరఖ్ పూర్ వారిచే ముద్రితమై ప్రకాశింపబడింది. శ్రీ జయాదయాల్ గోయందకా ద్వారా అనువదించబడింది.

## అథ సప్తదశోఽధ్యాయః - శ్రద్ధాత్రయవిభాగయోగః

అర్జున ఉవాచ

యే శాస్త్రవిధిముత్సృజ్య యజంతే శ్రద్ధయాన్వితాః ।
తేషాం నిష్ఠా తు కా కృష్ణ సత్త్వమాహో రజస్తమః ॥ 1 ॥

| | | | |
|---|---|---|---|
| కృష్ణ | = కృష్ణా! | తేషామ్ | = వారియొక్క |
| యే | = ఎవరైతే | నిష్ఠా, తు, | = నిష్ఠ అయితే |
| శాస్త్రవిధిమ్ | = శాస్త్రవిధానమును | కా | = ఎట్టిది? (అది) |
| ఉత్సృజ్య | = త్యజించి | సత్త్వమ్ | = సాత్త్వికమా |
| శ్రద్ధయా, అన్వితాః | = భక్తిశ్రద్ధలు గలవారై | ఆహో | = అథవా (లేక) |
| యజంతే | = దేవపూజాదికములను ఆచరింతురో | రజః | = రాజసమా (లేక) |
| | | తమః | = తామసమా? |

శ్రీభగవాన్ ఉవాచ

త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం సా స్వభావజా ।
సాత్త్వికీ రాజసీ చైవ తామసీ చేతి తాం శృణు ॥ 2 ॥

| | | | |
|---|---|---|---|
| దేహినామ్ | = మనుష్యులయొక్క | తామసీ, ఇతి | = తామసమనియు |
| స్వభావజా[1] | = స్వభావమును అనుసరించి ఏర్పడు | త్రివిధా, ఏవ | = మూడు విధములుగనే |
| | | భవతి | = ఉండును |
| సా, శ్రద్ధా | = శాస్త్రవిధిని పాటింపని, అట్టి శ్రద్ధ | తామ్ | = అట్టి శ్రద్ధను గూర్చి |
| సాత్త్వికీ, చ | = సాత్త్వికమనియు | (మత్తః) | = నానుండి |
| రాజసీ, చ | = రాజసమనియు | శృణు | = వినుము |

**సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత ।**
**శ్రద్ధామయోఽయం పురుషో యో యచ్ఛ్రద్ధః స ఏవ సః ॥ 3 ॥**

| | | | |
|---|---|---|---|
| భారత! | = ఓ అర్జునా! | శ్రద్ధామయః | = ఏదియేని ఒక శ్రద్ధనుకలిగియే యుండును |
| సర్వస్య, శ్రద్ధా | = ప్రతివ్యక్తియొక్క శ్రద్ధయు | (అతః) | = ఇందువలన |
| సత్త్వానురూపా | = వారి అంతఃకరణ రీతికి తగినట్లు | యః | = ఏ పురుషుడు |
| భవతి | = ఉండును | యచ్ఛ్రద్ధః | = ఎట్టి శ్రద్ధగలవాడో |
| అయమ్, పురుషః | = ఈపురుషుడు | సః | = అతడు |
| | | సః, ఏవ | = తద్రూపముగలవాడే యగును |

**యజంతే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః ।**
**ప్రేతాన్ భూతగణాంశ్చాన్యే యజంతే తామసా జనాః ॥ 4 ॥**

| | | | |
|---|---|---|---|
| సాత్త్వికాః | = సాత్త్విక పురుషులు | అన్యే, తామసాః, జనాః | = ఇతరులైన తామస లక్షణములు గలవారు |
| దేవాన్ | = దేవతలను | ప్రేతాన్ | = ప్రేతములను |
| యజంతే | = పూజింతురు | భూతగణాన్, చ | = భూతగణములను |
| రాజసాః | = రాజసపురుషులు | యజంతే | = పూజింతురు |
| యక్షరక్షాంసి | = యక్షులను, రాక్షసులను | | |

**అశాస్త్రవిహితం ఘోరం తప్యంతే యే తపో జనాః ।**
**దంభాహంకారసంయుక్తాః కామరాగబలాన్వితాః ॥ 5 ॥**

| | | | |
|---|---|---|---|
| దంభాహంకార సంయుక్తాః | = దంభము, అహంకారములతో కూడియుండు వారు, మఱియు | అశాస్త్రవిహితమ్ | = శాస్త్రవిరుద్ధమైన (కేవలము మనస్సునకు తోచిన రీతిగా) |
| కామ, రాగ బలాన్వితాః | = కోరికలు, ఆసక్తి కలిగి యుండి బలగర్వితు లైనవారు | ఘోరమ్, తపః | = ఘోరమైన తపస్సును |
| యే, జనాః | = ఏమనుష్యులు | తప్యంతే | = ఆచరింతురో |

**కర్శయంతః శరీరస్థం భూతగ్రామమచేతసః ।**
**మాం చైవాంతఃశరీరస్థం తాన్ విద్ధ్యాసురనిశ్చయాన్ ॥ 6 ॥**

శరీరస్థమ్ = శరీరములయందున్న
భూతగ్రామమ్[1] = భూతసముదాయమును
చ = మఱియు
అంతశ్శరీరస్థమ్ = అంతర్యామిగానున్న
మామ్, ఏవ = పరమాత్ముడనైన నన్నే

కర్శయంతః[2] = కృశింపజేయుచుందురు
తాన్, అచేతసః = అట్టి అజ్ఞానులను
ఆసుర నిశ్చయాన్ = ఆసురస్వభావములు గలవారని
విద్ధి = ఎఱుంగుము.

**ఆత్మసంభావితాః స్తబ్ధా ధనమానమదాన్వితాః ।**
**యజంతే నామయజ్ఞైస్తే దంభేనావిధిపూర్వకమ్ ॥ 17 ॥**

తే = వారు ( ఆ అసుర లక్షణములు గలవారు)
ఆత్మ సంభావితాః = తమకు తామే గొప్పవారమని తలంచుకొనుచుందురు
స్తబ్ధాః = స్తబ్ధులై (గర్వోన్మత్తులై)

ధనమాన మదాన్వితాః = సంపదలచే, దురభిమానముచే మదోన్మత్తులై విఱ్ఱవీగువారు
అవిధిపూర్వకమ్ = శాస్త్రవిరుద్ధముగా
నామయజ్ఞైః = పేరుకు మాత్రమే
దంభేన = ఆడంబరముతో
యజంతే = యజ్ఞములను ఆచరింతురు

**అహంకారం బలం దర్పం కామం క్రోధం చ సంశ్రితాః ।**
**మామాత్మపరదేహేషు ప్రద్విషంతోఽభ్యసూయకాః ॥ 18 ॥**

అహంకారమ్ = అహంకారము
బలమ్ = బలము
దర్పమ్ = దర్పము (మొండితనము)
కామమ్ = కామము
క్రోధమ్ = క్రోధము (మొదలగువాటిని)
సంశ్రితాః, చ = ఆశ్రయించినవారై

అభ్యసూయకాః = అసూయతో ఇతరులను నిందించువారై
ఆత్మ పరదేహేషు = తమ శరీరముల యందును, ఇతరుల శరీరములయందును
మామ్ = అంతర్యామిగానున్న నన్ను
ప్రద్విషంతః = ద్వేషించుచుందురు

**తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్ ।**
**క్షిపామ్యజస్రమశుభాన్ ఆసురీష్వేవ యోనిషు ॥ 19 ॥**

| | | | | | |
|---|---|---|---|---|---|
| తాన్, ద్విషతః | = | అట్లు ద్వేషించువారైన | అజస్రమ్ | = | ఎల్లప్పుడును, మాటి మాటికిని |
| అశుభాన్ | = | పాపాత్ములను | | | |
| క్రూరాన్, | = | క్రూరులైన | ఆసురీషు, | = | ఆసురీ |
| నరాధమాన్ | = | నరాధములను | యోనిషు, | | యోనుల |
| అహమ్ | | నేను | ఏవ | | యందే |
| సంసారేషు | = | ఈ సంసారముల యందు | క్షిపామి | | పడవేయుదును |

**ఆసురీం యోనిమాపన్నా మూఢా జన్మని జన్మని ।**
**మామప్రాప్యైవ కౌంతేయ తతో యాంత్యధమాం గతిమ్ ॥ 20 ॥**

| | | | | | |
|---|---|---|---|---|---|
| కౌంతేయ! | = | ఓ అర్జునా! | ఆపన్నాః | = | పొందినవారై |
| మూఢాః | = | ఈ మూఢులు | తతః | = | దానికంటెను |
| మామ్, అప్రాప్య, ఏవ(1) | = | నన్ను పొందకయే | అధమామ్, గతిమ్ | = | అతిహీనమైన గతిని (నరకమును) |
| జన్మని, జన్మని | = | ప్రతిజన్మయందును | | | |
| ఆసురీమ్, యోనిమ్ | = | ఆసురీయోనిని | యాంతి | = | పొందుదురు |

**యః శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః ।**
**న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాం గతిమ్ ॥ 23 ॥**

| | | | | | |
|---|---|---|---|---|---|
| యః | = | ఏ మనుష్యుడు | సః | = | అతడు |
| శాస్త్రవిధిమ్ | = | శాస్త్రోక్తవిధులను | సిద్ధిమ్ | = | సిద్ధిని |
| ఉత్సృజ్య | = | త్యజించి | న, అవాప్నోతి | = | పొందజాలడు |
| కామకారతః | = | తనయిష్టము వచ్చినట్లు (విశృంఖలముగా) | పరామ్, గతిమ్ | = | పరమగతిని |
| | | | న | = | పొందజాలడు |
| | | | సుఖమ్ | = | సుఖమును సైతము |
| వర్తతే | = | ప్రవర్తించునో | న | = | పొందజాలడు |

**తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ ।**
**జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తుమిహార్హసి ॥ 24 ॥**

| | | | | | |
|---|---|---|---|---|---|
| తస్మాత్ | = | అందువలన | కార్యాకార్య వ్యవస్థితౌ | = | కార్యాకార్య వ్యవస్థితి యందు |
| తే | = | నీకు | | | |
| ఇహా | = | ఈ | | | |
| శాస్త్రమ్, ప్రమాణమ్ | = | శాస్త్రమే ప్రమాణము | కర్మ | = | కర్మలనే |
| | | | కర్తుమ్ | = | చేయుటకు |
| ఏవమ్, జ్ఞాత్వా | = | ఈ విషయమును ఎఱింగి | | | |
| శాస్త్ర విధానోక్తమ్ | = | శాస్త్ర మర్యాదను అనుసరించి చెప్పబడిన | అర్హసి | = | తగియున్నావు (ఆచరింపుము) |

**యే చైవ సాత్త్వికా భావా రాజసాస్తామసాశ్చ యే ।**
**మత్త ఏవేతి తాన్ విద్ధి న త్వహం తేషు తే మయి ॥ 12 ॥**

| | | | | | |
|---|---|---|---|---|---|
| యే, చ, ఏవ | = | ఏవైతే | విద్ధి | = | ఎఱుంగుము |
| సాత్త్వికాః, భావాః | = | సాత్త్వికభావములుగలవో | తు | = | ఐతే నిజముగా[1] |
| యే, చ, రాజసాః | = | రాజస భావములేవిగలవో | తేషు | = | ఆ త్రిగుణ భావములయందు |
| తామసాః | = | తామసభావములేవిగలవో | అహమ్, చ | = | నేనుగాని |
| తాన్ | = | వాటిని | తే | = | అవి |
| మత్తః, ఏవ, ఇతి | = | నానుండియే కలుగుచున్నవానివిగా | మయి,చ | = | నాయందుగాని |
| | | | న | = | లేవు (నేను త్రిగుణాతీతుడను) |

విశేషం :-గీతా జ్ఞాన దాత అంటారు. రజోగుణ బ్రహ్మా ద్వారా సఅష్టి, సత్వ గుణ విష్ణువు ద్వారా స్థితి మరియు తమోగుణ శివుని ద్వారా లయ జరుగుతుంది. ఇదంతా నా కోసమే.. నాకు ఆహారమవుతూవుంటాయి. గీతాజ్ఞానదాతయే కాలుడు అని స్వయంగా భగవద్గీత **11** వ. అధ్యాయం **32**వ శ్లోకంలో తనను కాలుడు అంటారు. ఇతడు శాపవశాత్తు రోజుకు లక్ష మంది మానవులను తింటాడు. ఇందుకోసమే రజోగుణ బ్రహ్మా, సత్వగుణ విష్ణువు మరియు తమోగుణ శివుని ద్వారా జరుగుతుంది అంటాడు కాలుడు.అందుకు నిమిత్తంగానే నేనున్నాను. కానీ నేను వీరికి (బ్రహ్మా, విష్ణు, శివునికి )భిన్నంగా వుంటాను

**త్రిభిర్గుణమయైర్భావై: ఏభి: సర్వమిదం జగత్ ।**
**మోహితం నాభిజానాతి మామేభ్య: పరమవ్యయమ్ ॥ 13 ॥**

గుణమయై: = గుణములయొక్క కార్యరూపములైన
ఏభి:, త్రిభి:, భావై:[2] = మూడు విధములైన సాత్త్విక, రాజస, తామస భావములచే
ఇదమ్, సర్వమ్, జగత్ = ఈ సమస్త జగత్తు (ప్రాణి సముదాయము)
మోహితమ్ = మోహితమగుచున్నది

ఏభ్య: = (కనుక) ఈ మూడు గుణములకంటెను
పరమ్ = శ్రేష్ఠుడనైన
అవ్యయమ్ = శాశ్వతుడనైన
మామ్ = నన్ను
న, అభిజానాతి = (ఆప్రాణి సముదాయము) తెలిసికొనలేకున్నది

**దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా ।**
**మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే ॥ 14 ॥**

హి = ఏలననగా
ఏషా = ఈ
మమ, మాయా = నా మాయ
దైవీ = అలౌకికమైనది
గుణమయీ = త్రిగుణాత్మకమైనది
దురత్యయా = అధిగమింప సాధ్యముకానిది
యే = ఎవరైతే

మామ్, ఏవ = కేవలము, నిరంతరము నన్నే
ప్రపద్యంతే = భజించుచున్నారో
తే = వారు
ఏతామ్, మాయామ్ = ఈ, మాయను
తరంతి = ఉల్లంఘించి, సంసార సముద్రమునుండి బయటపడుదురు

**న మాం దుష్కృతినో మూఢా: ప్రపద్యంతే నరాధమా: ।**
**మాయయాపహృతజ్ఞానా ఆసురం భావమాశ్రితా: ॥ 15 ॥**

మాయయా = మాయచేత
అపహృతజ్ఞానా: = అపహృతమైన జ్ఞానముగల వారును
ఆసురమ్, భావమ్ = ఆసుర స్వభావమును
ఆశ్రితా: = ఆశ్రయించిన వారును
నరాధమా: = నరులలో అధములును

దుష్కృతిన: = దుష్కర్మలను ఆచరించువారును అగు
మూఢా: = మూర్ఖులు
మామ్ = నన్ను
న, ప్రపద్యంతే = భజింపరు

విశేషం:- ఈ **15**వ శ్లోకంలో స్పష్టం చేసినది ఏమిటంటే ఏ సాధకుని ధ్యాస రజోగుణ బ్రహ్మ ద్వారా సఅష్టి, సత్వగుణ విష్ణువు  మరియు తమోగుణ శివుని మీద అత్యంత ధఅడంగా వుంటుందో మరియు ఎవరి జ్ఞానము లోకవేదాల (కల్పిత కథల) ఆధారంగా యీత్రిగుణమయమైన మాయ ద్వారా ఓడిపోయి వున్నాడు. వారు యీ ముగ్గురు ప్రధాన దేవతల మరియు ఇతర దేవతల యందు దఅఢమైన భక్తిని కలిగివున్నారు. వీరిని మించి నన్ను (గీతాజ్ఞాన దాతను)భజియింపరు. ఇటువంటి వ్యక్తి రాక్షస స్వభావాన్ని ధరించిన మనుషులలో నీచమైన (నరాధమ్ము) దూషిత కర్మనాచరించే మూర్ఖుడు. వీరు నన్ను (గీతా జ్ఞానాన్ని) (ఇచ్చునటువంటివాడైన కాల్ బ్రహ్మని) భజించరు.

కామైస్తైస్తైర్హృతజ్ఞానాః ప్రపద్యంతేఽన్యదేవతాః ।
తం తం నియమమాస్థాయ ప్రకృత్యా నియతాః స్వయా ॥ 20 ॥

| | | | |
|---|---|---|---|
| తైః, తైః, కామైః = | నానావిధములైన ఆయా భోగవాంఛలచే | తమ్, తమ్, నియమమ్ = | వారి వారి (ఆయా) నియమములను |
| హృతజ్ఞానాః = | అపహృతమైన జ్ఞానముగలవారు | ఆస్థాయ = | పాటించి |
| స్వయా, ప్రకృత్యా = | తమస్వభావములచే | అన్యదేవతాః = | ఇతరదేవతలను |
| నియతాః = | ప్రేరితులై | ప్రపద్యంతే = | ఆరాధింతురు |

**యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి ।**
**తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్ ॥ 21 ॥**

| | | |
|---|---|---|
| యః,యః,భక్తః | = | ఏయే సకామభక్తుడు |
| యామ్, యామ్, తనుమ్ | = | ఏయే దేవతా స్వరూపమును |
| శ్రద్ధయా | = | శ్రద్ధతో |
| అర్చితుమ్ | = | పూజించుటకు |
| ఇచ్ఛతి | = | కోరుకొనునో |
| తస్య తస్య | = | ఆయా భక్తుని |
| శ్రద్ధామ్ | = | శ్రద్ధను |
| తామ్, ఏవ | = | ఆ దేవతను గూర్చియే (ఆ దేవతలయందే) |
| అచలామ్ | = | స్థిరమైనదానినిగా |
| అహమ్ | = | నేను |
| విదధామి | = | చేయుదును |

**స తయా శ్రద్ధయా యుక్తః తస్యారాధనమీహతే ।**
**లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్ ॥ 22 ॥**

| | | |
|---|---|---|
| సః | = | ఆ భక్తుడు |
| తయా, శ్రద్ధయా | = | అట్టిశ్రద్ధతో |
| యుక్తః | = | కూడినవాడై |
| తస్య, ఆరాధనమ్ | = | ఆ దేవతారాధనమునే |
| ఈహతే | = | ఇష్టముతో చేయును |
| చ | = | మఱియు |
| తతః | = | ఆ దేవతనుండి |
| మయా,ఏవ | = | నా అనుగ్రహము వలననే |
| విహితాన్ | = | విహితములైన |
| తాన్, కామాన్ | = | ఆ భోగములను |
| హి | = | నిస్సందేహముగా |
| లభతే | = | పొందును |

**అంతవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసామ్ ।**
**దేవాన్ దేవయజో యాంతి మద్భక్తా యాంతి మామపి ॥ 23 ॥**

| | | |
|---|---|---|
| తు | = | అయితే |
| తేషామ్, అల్పమేధసామ్ | = | ఆ అల్పబుద్ధుల యొక్క |
| తత్, ఫలమ్ | = | ఆ ఫలము |
| అంతవత్ | = | నశ్వరము |
| భవతి | = | అగును |
| దేవయజః | = | దేవతలను పూజించువారు |
| దేవాన్ | = | ఆ దేవతలనే |
| యాంతి | = | పొందుదురు |
| మద్భక్తాః | = | నా భక్తులు |
| మామ్, అపి | = | (కడకు) నన్నే |
| యాంతి | = | పొందుదురు |

"యాంతి దేవవ్రతా దేవాన్ పితౄన్ యాంతి పితృవ్రతాః ।
భూతాని యాంతి భూతేజ్యా యాంతి మద్యాజినోऽపి మామ్ ॥ 25 ॥

| | | | |
|---|---|---|---|
| దేవవ్రతాః | = దేవతలను పూజించువారు | పితౄన్ | = పితృలోకములను |
| దేవాన్ | = దేవతలను | యాంతి | = పొందుదురు |
| యాంతి | = పొందుదురు | భూతేజ్యాః | = భూతప్రేతములను అర్చించువారు |
| పితృవ్రతాః | = పితరులను సేవించువారు | భూతాని | = భూతప్రేతరూపములను |
| | | యాంతి | = పొందుదురు |
| మద్యాజినః | = నన్ను ఆరాధించు భక్తులు | మామ్, అపి | = నన్నే |
| | | యాంతి | = పొందుదురు.(1) |

విశేష సమాచారం:- ప్రశ్న :- ఇప్పుడు హిందూ సోదరులు ఏమంటారంటే శ్రాద్ధం పెట్టడం, కర్మ కాండలు చేయటం పురాణాలలో చెప్పబడింది అని. తీర్థాలకు వెళ్ళటం పుణ్యమని. రుషులు తపస్సు చేశారు. అయితే వారిని కూడా మనం తప్పుపడతామా?బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు కూడా తపస్సు చేసారు కదా మరి వారు తప్పు చేసారా?

సమాధానం:-పైన భగవద్గీత ద్వారా స్పష్టం చేసినది ఏమనగా ఎవరైతే ఘోర తపస్సు చేస్తారో వారు మూర్ఖులు, పాపచారులు,ఈ క్రూరకర్మచేసేవారు. బ్రహ్మ కానీయండి, విష్ణువు కానీయండి శివుడు కానీయండి లేదా ఎవరైనా ఋషి కానీయండి. వారికి వేదాల గురించి ఓనమాల జ్ఞానం కూడా లేదు. ఇతరులకు ఇంకెక్కడినుండి కలుగుతుంది. గీతలో తీర్ధయాత్రలకు వెళ్ళాలని ఎక్కడా రాయలేదు. ఈ కారణంగా తీర్థయాత్రలు తిరగటం తప్పు. శాస్త్ర విధిని విడిచిపెట్టి ఇష్టానుసారమైన ఆచరణలు ఏవైతేవున్నాయో అవి వ్యర్థమని గీతలో చెప్పబడింది.

ప్రశ్న:- పురాణాలు శాస్త్రాలు కావా?

సమాధానం:-పురాణజ్ఞానం ఋషుల స్వీయ అనుభవం. వేదాలు మరియు భగవద్గీత దైవదత్తమైన ( జ్ఞానమే సంపూర్ణంగా సత్యం. ఋషులు వేదాల్ని చదివారు. సరిగ్గా అర్థం చేసుకోలేదు. ఈ కారణంగానే లోకవేదం (ఒకరు ఇంకొకరి ద్వారా వినే జ్ఞానం ) ఆధారంగా సాధన చేసారు. కొంత జ్ఞానం వేదాలనుండి గ్రహించారు. అంటే ఓం నామాన్ని జపించడం యజుర్వేదం **40**వ. అధ్యాయం **15**వ శ్లోకం. నుండి తీసుకున్నారు. తపస్సు చేసే జ్ఞానాన్ని బ్రహ్మ నుండి తీసుకున్నారు. మిశ్రిత జ్ఞానాన్ని అనుసరించి సాధన

చేసి సిద్ధులు పొంది కొందరికి శాపం కొందరికి ఆశీర్వాదం ఇచ్చి జీవితాన్ని నష్టపరుచుకున్నారు. గీతలో చెప్పినది ఏమిటంటే.. ఎవరైతే ఇష్టానుసారం ఆచరణలు అంటే శాస్త్ర విధిని విడిచిపెట్టి సాధన చేస్తారో వారికి ఎటువంటి లాభమూ కలుగదు. ఎవరు ఘోరతపస్సు చేస్తారో వారు రాక్షస స్వభావానికి చెందినవారు.

ప్రమాణం కొరకు:- ఒకసారి పాండవులు వనవాసంలో వున్నారు. దుర్యోధనుడు చెప్పగా దూర్వాసఋషి ఎనభైవేల శిష్యులను వెంటబెట్టుకుని పాండవులు వున్న చోటుకి వెళ్ళాడు. మనసులో దోషాన్ని పెట్టుకుని వెళ్ళాడు. పాండవులు నా మనసుకు నచ్చిన భోజనం పెట్టలేకపోతే నేను వారిని శపిస్తాను వారు నష్టపోతారు.

ఆలోచన చేయండి! దూర్వాసుడు గొప్ప తాపసి. అలా ఘోర తపస్సు చేసే పాపచారి, నరాధముడు ఎటువంటి నేరం చేయ నిశ్చయించినాడు. బాధపడుతున్నవారిని మరింతగా బాధపెట్టేందుకు వెళ్ళాడు. ఇది రాక్షస కళత్యం కాదా? ఇతడు క్రూర కర్ముడైన నరాధముడు కాదా?

ఈ దూర్వాసఋషి పిల్లలు గేలి చేయగా కోపావేశంలో యాదవుల్ని శపించాడు. ముగ్గురు నలుగురు పిల్లలు ( ప్రద్యుమ్నుని పుత్రుడు శ్రీకఅష్ణుడు మొదలైనవారు )చేయగా మొత్తం యాదవకులం నాశనమవ్వాలని శపించాడు. దూర్వాసుని శాపం కారణంగా **56** కోట్ల (యాభైయారు కోట్ల) యాదవులు పరస్పరం కలహించుకుని మరణించారు. శ్రీ కఅష్ణుడు కూడా మరణించడం జరిగింది. ఇది దూర్వాసుని రాక్షస చర్య కాదా?

### పురాణాలను రచియించే ఇతర రుషుల చర్యలు వినండి:-

వశిష్ట ఋషి ఒక రాజును రాక్షసునిగా చేసే శాపాన్ని ఇచ్చాడు. అతడు రాక్షసునిగా మారి దుఖితుడయ్యాడు. వశిష్టరుషి ఇతర రాజులకు మరణించే శాపాన్ని ఇచ్చాడు. ఎవరైతే యజ్ఞానుష్ఠానం వశిష్ఠఋషి చేత కాకుండా ఇతరులచేత చేయించారో ఆ రాజు వశిష్టమునికి మరణించే శాపం పెట్టాడు.ఇద్దరూ మరణించారు. వశిష్టుని పునర్జన్మ ఏ ప్రకారంగా జరిగిందో తెలియజేసే

పురాణ కథ ఇద్దరు ఋషులు అరణ్యంలో తపస్సు చేస్తూండేవారు. ఒక అప్సరస స్వర్గం నుండి వచ్చింది. ఎంతో అందంగా వుంది. ఆమెను చూడటంతో ఆ ఇద్దరు ఋషులు వీర్యం జారి (వీర్యస్ఖలనం) పడింది. ఇద్దరూ ఒకరి తరువాత ఒకరు కుటీరంలో వున్న ఖాళీ కుండలో వీర్యాన్ని వదిలిపెట్టారు. దానితో (ఆ వీర్యంతో ) వశిష్ట ఋషికి చెందిన ఆత్మ పునర్జన్మ జరిగింది. వశిష్టుడు అనే పేరు పెట్టారు. ఇంకో దానికి (ఇంకో ఆత్మకి) కుంభకరుషి పేరు పెట్టాడు.

విశ్వామిత్రఋషి చర్య (కర్మ) .... రాజ్యాన్ని త్యజించి అడవిలోకి వెళ్ళాడు. ఘోర తపస్సు చేశాడు. సిద్ధులను పొందాడు. వశిష్టఋషి అతన్ని (విశ్వామిత్రుడిని)రాజర్షి అన్నాడు. దీనితో కఅద్ధుడై (కోపించి) కర్రలు, రాళ్ళతో కొట్టి వశిష్టుని నూరుమంది పుత్రులను చంపేశాడు. అప్పుడు వశిష్టఋషి

అతడిని (విశ్వామిత్రుడిని) బ్రహ్మర్షి అంటే సంతోషించాడు. ఎందుకంటే విశ్రామిత్రుడు తనను రాజర్షి అనటం అవమానంగా భావించాడు. బ్రహ్మర్షి అని పిలువబడాలని కోరుకున్నాడు.

